24 గంటలు కరెంట్ సరఫరా చేయాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూలై 10 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆటంకం లేని, నిర్విరామంగా విద్యుత్ సరఫరాను అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన.. టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్‌అలీ ఫరూకీని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. బాచుపల్లి పరిసరా ప్రాంతాల్లో ఆటంకం లేని 24 గంటల కరెం టు సరఫరాను అందించాలని, విద్యుత్ మరమ్మతులు(ఎల్‌సీ)ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మా ణ పనుల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్‌షిఫ్టింగ్ తరలింపు కోసం ఎల్‌సీ అనుమతులు ఇవ్వాలని, బాచుపల్లి-మల్లం పేట్-బౌరంపేట్ మార్గంలో చేపడుతున్న హెచ్‌ఎండీఏ రోడ్డు విస్తరణ పనుల్లో ఆటంకంగా ఉన్న విద్యుత్ వైర్లు, పోల్స్ తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బౌరంపేట్, బాచుపల్లి(తెలుగు యూనివర్సిటీ), మల్లంపేట్(శంభీపూర్) ప్రాంతాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు కోసం కేటాయించిన భూముల్లో సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బహదూర్‌పల్లి-కొంపల్లి రోడ్డు విస్తరణ పనుల్లో విద్యుత్‌లైన్ల షిఫ్టింగ్ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సీఎండీకి వివరించారు.

టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూకీకి వినతిపత్రాన్ని అందిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూలై 10 : మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్-గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయలంలో 75వ వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మొ క్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రేపటి తరానికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిళ్ల ఉప కమిషర్లు మల్లారెడ్డి, నర్సింహా, అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ రఘువీర్‌రెడ్డి, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తులసీనగర్ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్,జూలై 10: దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నా రు. బుధవారం కార్పొరేటర్ సబీహాబేగంతో కలిసి ఆయన అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్ సున్నంచెరువు పార్కులో జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం తులసీనగర్ లో పర్యటించగా.. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బస్తీల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె వేయాలని,ఇనుప స్తంభాలు ఉన్న చోట సిమెంట్ స్తంభాలు వే యాలని అధికారులకు సూచించారు. దోమల నివారణకు వీధుల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, ప్రధానంగా చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క ను తొలగించడంతో పాటు, వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అ ధికారులు ప్రణాళిక రూపొందించాలని, అందుకు తిగిన నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, లింగా ల అయిలయ్య, వీరారెడ్డి, పిల్లి తిరుపతి, నాగు ల సత్యం, సంజీవరెడ్డి, కొండల్‌రెడ్డి, రోణంకి జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

రేపు అప్రెంటిస్‌షిప్ జాబ్ మేళా

దుండిగల్, జూలై 10 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాహదూర్‌పల్లిలోని కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో ఈ నెల 12న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అప్రెంటిస్‌షిప్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మైమూన్ తెలిపారు. ఈ మేళాలో ఎలక్ట్రిషన్ టెక్నీషియన్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఉమెన్స్), మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ టెక్నీషియన్, అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. ఇందులో 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారని తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మొదటిసారిగా అప్రెంటిస్‌షిప్ జాబ్ మేళా-2024ను కుత్బుల్లాపూర్‌లో నిర్వహిస్తున్నందున జిల్లాలోని అన్ని వృత్తి విద్యా కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

కార్మిక చట్టాలను కాపాడుకోవాలి...

దుండిగల్, జూలై 10: కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను కేంద్రంలోని బీజేపీ, ఎన్‌డీఏ ప్రభుత్వం కాలరాస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నాయని కుత్బుల్లాపూర్ మండలం సీఐటీయూ కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. బుధవారం డిమాండ్స్ డే సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక వాడతో పాటు షాపూర్‌నగర్ మెయిన్ రోడ్డులోని రైతుబజార్ నుండి సాగర్ హోటల్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, నాయకులు వెంకన్న, దేవాదానంలు మాట్లాడు తూ.. కార్పొరేటర్ సంస్థలకు అనుకూలంగా చట్టాలు చేస్తున్న కేంద్ర ప్రభు త్వం.. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కూడా కాలరాస్తున్నదని అన్నారు.

ఆలయ విస్తరణకు ఎమ్మెల్యే లక్ష విరాళం



రూ. లక్ష విరాళం చెక్కును ఆలయ కమిటీ ప్రతినిధులకు ఇస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

మియాపూర్ , జులై 10 : మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ దేవాలయ విస్తరణకు ఎమ్మెల్యే అరికపూడి గాంధీ రూ. లక్ష విరాళంగా అందించారు. ఈ మేరకు సదరు మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే బుధవారం తన నివాసంలో అందించారు. ఆలయ విస్తరణకు స్థల సేకరణ నిమిత్తం ఈ మొత్తాన్ని తన వంతుగా అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని, తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంకారావు, రామకృష్ణ పాల్గొన్నారు. ఎల్లమ్మ బండలోని క్రైస్తవుల సమాధుల తోటలో నెలకొన్న సమస్యలతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. అభివృద్ధికి సహరిస్తానని ఎమ్యెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నిక్ నార్, జాన్, భాస్కర్, జగదీశ్, బుల్లెట్ రవి, చంద్రయ్య, సురేశ్, మల్లేశ్, దైవ సహాయం, సిద్ధయ్య, మీరయ్య, ప్రభాకర్, బాబు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య..

కుత్బుల్లాపూర్, జూలై 10 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు రక్షణ కరువవుతుందని, పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు రంగు వెంకటేశ్‌గౌడ్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తున్న క్రమంలో కవర్ చేయడానికి వెళ్లిన జీన్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్‌ను దౌర్జన్యంగా అడ్డుకొని అరెస్టు చేయడం దారుణమన్నారు. విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై పోలీసులు దురుసుగా వ్యవహరించి బలవంతంగా లాక్కొని పోలీస్‌వాహనంలో ఎక్కించుకొని పోలీసుస్టేషన్‌లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమే అని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలని, ఇలాంటి చర్యలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్‌లో చేరినవారిపై అనర్హత వేటు వేయాలి

మియాపూర్ , జూలై 10: బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఆపార్టీ సీనియర్ నాయకుడు సురభి రమేశ్‌రావు డిమాండ్ చేశారు. పార్టీ మారినవారి సభ్యత్వాలను సైతం రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, కడియం శ్రీహరి, వెంకట్‌రావు, కాలే యాదయ్యల సభ్యత్వాలు రద్దు చేయాలన్నారు. పార్టీ ఫిరాయింపులను బీజేపీ ప్రోత్సహించిందని, దానిని కాంగ్రెస్ పక్కాగా అనుసరిస్తున్నదన్నారు. రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరిన వీరందరిని అనర్హులుగా ప్రకటించాలని రమేశ్‌రావు డిమాండ్ చేశారు.

గురుకులానికి నీటి ట్యాంకర్లు పంపండి

మియాపూర్ , జూలై 10 : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ఏఐఎఫ్‌డీఎస్ ,ఏఐఎఫ్‌డీవై నాయకులు జలమండలి మేనేజర్ పూర్ణేశ్వరికి విన్నవించారు. ఈ మేరకు మయూరీ నగర్‌లోని సంస్థ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. 400 మంది విద్యార్థులకు ప్రస్తుతం సరఫరా అవుతున్న నీరు ఏమాత్రం చాలడం లేదని , కనీస కాలకృత్యాలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి నిత్యం నాలుగు అదనపు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు .

ఈ కార్యక్రమంలో పల్లె మురళి, సుల్తానా బేగం, దశరథ్ నాయక్ , లావణ్య, రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతకు పరామర్శ..

బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహ్మద్ అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతుండగా...బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వైద్యశాలకు వెళ్లి అహ్మద్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని... డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్సను అందించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహాబేగం, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీశ్‌ఆరోరా, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. – *కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 10*

కమ్యూనిటీహాల్‌ను పాఠశాలకు వినియోగించాలి

బాలానగర్, జూలై 10 : నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న కమ్యూనిటీహాల్‌ను పాఠశాలకు వినియోగించా లని ఫతేనగర్ కార్పొరేటర్ పం డాల సతీశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీపురంలో జీహెచ్‌ఎంసీ ఏఈతో కలిసి ఆ యన పర్యటించి కమ్యూనిటీహాల్‌ను పరిశీలించారు. గౌస్, చౌక త్, ఇమ్రాన్, సలీం, అన్వర్, అస్మత్ పాల్గొన్నారు.

పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, లా విభాగంలో పీజీ డిప్లొమా కోర్సుల మొదటి, రెండో సెమిస్టర్, ఎల్ఎల్ఎం తదితర కోర్సుల ఫలితాలు విడుదల చేశారు. ఫలితాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

పలు కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెస్సీ మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనిటిక్స్ రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 15 లోపు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలి. రూ.300 అపరాధ రుసుముతో18వ తేదీ వరకు చెల్లించవచ్చు. అన్ని విభాగాల బీఈ (ఏఐటీఈ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీఈ బ్రిడ్జి కోర్స్ రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 15 లోపు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని తెలిపారు. రూ.200 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నారు.

బీఈ కోర్సులకు వన్‌టైం చాన్స్..

ఓయూ పరిధిలోని అన్ని విభాగాల బీఈ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలిపోయిన వారికి వన్‌టైమ్ చాన్స్ కల్పించినట్లు అధికారులు తెలిపారు. 2వేల సంవత్సరం తరువాత ఆయా కోర్సుల్లో చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. ఈ కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును ఈ నెల 15 లోపు, రూ.200 అపరాధ రుసుముతో కలిపి 19వ తేదీలోపు కళాశాలల్లో చెల్లించాలి. అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్షా ఫీజుతో పాటు పెనాల్టీ చెల్లించాలి. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే పరీక్షలకు హాజరుకావాలి.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు...

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను అధికారులు ఖరారు చేశారు. బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 16 నుంచి, ఎమ్మెస్సీ మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనిటిక్స్ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను 23 నుంచి, బీపీఈఈడీ, డీపీఈఈడీ కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, నాలుగో సెమిస్టర్ ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను వచ్చే నెల 6 నుంచి నిర్వహించనున్నారు.

దూరవిద్య పీజీ పరీక్షలు వాయిదా

ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే అన్ని పీజీ కోర్సుల పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ కోర్సుల మొదటి, రెండో సంవత్సరం పరీక్షలను బుధవారం నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించినప్పటికీ వాటిని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలను తిరిగి నిర్వహించబోయే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని, వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి

కొండాపూర్, జూలై 10 : కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని స్థానిక కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన.. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి, పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నాణ్యతతో, సకాలంలో పనులు పూర్తి చేసేలా సంబంధితశాఖల అధికారులకు సూచించాల్సిందిగా కోరారు. కార్పొరేటర్‌తోపాటు చందానగర్ మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్ ఉన్నారు. అనంతరం ఆయన సిద్ధిక్‌నగర్‌లో పర్యటించారు. పర్యటనలో భాగంగా కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఘనంగా వడ్డేపల్లి నర్సింగరావు జయంతి వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 10 : ఉమ్మడి రాష్ట్ర భూఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం కూకట్‌పల్లి, వివేకానందనగర్‌లోని నర్సింగరావు విగ్రహాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, బీజేపీ నేతలు అర్సనపల్లి సూర్యారావులతో పాటు వీఎన్ఆర్ అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. కూకట్‌పల్లి ప్రజలకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

వారాహి నవరాత్రి వేడుకలు..

దుండిగల్,జూలై10: నిజాంపేట్ లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వారాహి అమ్మవారి ఆషాఢ మాసం నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం 5వ రోజు జరిగిన వారాహి పూజల్లో ఆలయధర్మకర్త, కాంగ్రెస్ రాష్ట్ర నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అమ్మవారికి పూజలు నిర్వహించారు.

ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 10 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం స్కీంను రక్షించాలని, ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కృష్ణనాయక్ అన్నారు. బుధవారం కార్మిక దినం సందర్భంగా కూకట్‌పల్లి మండల కార్యాలయంలో ఆశ వర్కర్లతో కలిసి సీఐటీయూ నేతలు ఆందోళన నిర్వహించి... తాసీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, వైద్య రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్‌ను రద్దు చేయాలని, 45వ ఎల్ఐసీ సిఫారసులను అమలు చేయాలని, ఆశలను కార్మికులుగా గుర్తిస్తూ.. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

హక్కులను కాపాడాలి

మియాపూర్ : సీఐటీయూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ బుధవారం శేరిలింగంపల్లి తాసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు కృష్ణ మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని, పనికి కనీస వేతనాన్ని అమలు చేయకుండా శ్రమదోపిడినీ ప్రోత్సహిస్తున్నదన్నారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

- రహదారులపై ఆక్రమణలు తొలగించాలి
- జడ్సీ ఉపేందర్‌రెడ్డి

సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌తో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్ , జూలై 10 : ఐటీ ప్రాంతంలో వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా రహదారులపై ఎటువంటి ఆక్రమణలున్నా తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని జేఎన్‌టీయూ హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ నుంచి సైబర్ టవర్స్ ఫ్లై ఓవర్ వరకు రహదారిని సైబరాబాద్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌తో కలిసి జడ్సీ బుధవారం పరిశీలించారు. అనంతరం స్మైల్ డెంటల్ హాస్పటల్, ఎన్ కన్వెన్షన్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. ఐటీ కంపెనీలకు నిత్యం లక్షలాది వాహనాల రాకపోకలు సాగిస్తున్నందున కీలకమైన ఈ రహదారిని విస్తరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా రహదారులపై నెలకొన్న ఆక్రమణల తొలగింపులపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఎన్ కన్వెన్షన్ నుంచి స్మైల్ డెంటల్ దవాఖాన వరకు రహదారి విస్తరణకు మార్కింగ్‌ను చేపట్టాలని సూచించారు. జోన్ పరిధిలో బయో డైవర్సిటీ, కొత్తగూడ ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ విభాగా లు సమన్వయంతో పనిచేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలను దూరంగా తరలించాలన్నారు.డీసీ వంశీకృష్ణ, ఎస్ఈ శంకర్, ఈఈ రాజు, ఏసీపీ పాల్గొన్నారు.

రోడ్లు పరిశుభ్రంగా ఉండాలి

రహదారులను శుభ్రం చేసే విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు. వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అందులో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బయో డైవర్సిటీ, కొత్తగూడ కూడళ్లు, రాడిసన్ హోటల్ రోడ్, రోలింగ్ హిల్స్, మసీదు బండ, కొండాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో జడ్సీ బుధవారం పర్యటించి ..పారిశుధ్య పనులతో పాటు రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. కూడళ్ల నిర్వహణను మరింతగా మెరుగు పరచాలని, రహదారుల పక్కన ఇసుక మట్టి పేరుకుపోకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సూచించారు. సర్కిల్‌లో డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు రోజువారీ పారిశుధ్య పనులు పరిశీలించాలని, ఎటువంటి లోటు ఉన్నా తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కొత్తగూడ కూడలిలో ఏఎంబీ మాల్ రోడ్‌లో రహదారిపై ఉన్న ఎత్తు పల్లాలను సరి చేయాలని సూచించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

దుండిగల్, జూలై 10 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారం ఆయన కార్యాలయంలో శంభీపూర్ కృష్ణను కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

పేద విద్యార్థులకు చేయూతనందించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 10 : సమాజంలోని పేద విద్యార్థులకు చేయూతనందించాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాణాప్రతాప్ అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో సేవ్ ఏ లైఫ్ సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడతూ... సమాజంలో ఉన్నతంగా జీవించేవారు మానవతాదృక్పథంతో పేద విద్యార్థులను ఆదుకోవాలని కో రారు.

ప్రమాదాలను నివారిద్దాం..

కుత్బుల్లాపూర్,జూలై10 : 'ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం...సురక్షితంగా గమ్యస్థానాలు చేరుదాం' అనే నిబద్ధతో ప్రతి ఒక్క వాహనదారుడు ముందుకు సాగి రోడ్డు ప్రమాదాలను నివారించాలని అల్వాల్ ట్రాఫిక్ సీ